క్లుప్తంగా

యువత క్రీడల్లో రాణించాలి


విజేతకు నగదు అందిస్తున్న సర్పంచ్ మమత

చిలప్‌చెడ్(నర్సాపూర్): యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సర్పంచ్ మమత అన్నారు. సోమవారం ఆమె మండలంలోని గంగారం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీ విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. గంగారం గ్రామ స్థాయి క్రికెట్‌లో నాలుగు జట్లు పాల్గొన్నాయి. ఇందులో ఈగల్స్ జట్టు విజేతగా నిలువగా, హనుమాన్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. సర్పంచ్ మమత విజేత జట్టుకు రూ. 7 వేలు, రన్నరప్ జట్టుకు రూ. 3 వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాబు, ఇర్ఫాన్, విఠల్, మహేందర్‌గౌడ్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

అందరూ భక్తిమార్గాన్ని అనుసరించాలి


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

శివ్వంపేట(నర్సాపూర్): సమాజంలో అందరూ భక్తిమార్గాన్ని అనుసరించాలని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, వేద పండితుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ, హైకోర్టు న్యాయవాది శివకుమార్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని గూడూర్ గ్రామంలో ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ గురు విశిష్టత గురించి సేకరించిన సమాచారాన్ని బుక్‌లెట్ రూపంలో పొందుపరిచారు. అందుకు సంబంధించి సోమవారం శ్రీగురు పీఠంలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, సూర్యకుమార్‌గౌడ్, యాదగిరి, చిన్న, సందీప్ తదితరులు ఉన్నారు.

మీసేవా కేంద్రం ప్రారంభం


చిలప్‌చెడ్‌లో మీసేవా కేంద్రం ప్రారంభిస్తున్న నాయకులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రం చిలప్‌చెడ్‌లో సోమవారం మీ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక నాయకుడు దుర్గారెడ్డి, వైస్ ఎంపీపీ విశ్వంభర హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలం ఏర్పడిన ఏడేళ్లకు మీసేవా కేంద్రం ఏర్పాటైందన్నారు. మీసేవా కేంద్రంతో అవసరాలు సులభతరం అవుతాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో చిట్కుల్ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, నాయకుడు కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ


పూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

టేక్మాల్(మెదక్): మండలంలోని బొడ్మట్‌పల్లి చౌరస్తాలో బుంబుగొండ విగ్రహం ఏర్పాటుకు మంగళవారం సర్పంచ్ స్వరూప, ఉపసర్పంచ్ అక్బర్‌బేగం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు అంజయ్య, శంకర్, శ్రీనివాస్, నాయకులు రాజేశ్వర్‌గౌడ్, బీరప్ప, విఠల్, రవిశంకర్, మొగులయ్య, కిష్టయ్య, బాలయ్య, దుర్గయ్య, ఈశ్వరప్ప, వీరన్న, చెన్నయ్య, శీను, రవి, కిష్టయ్య, గంగయ్య, నర్సింలు, లింగం, బన్ని, మధు, శివరాజ్, అంజయ్య తదితరులు ఉన్నారు.

'ఆచూకీ తెలిస్తే చెప్పండి'


గుర్తు తెలియని యువకుడు

రామాయంపేట (మెదక్): అస్వస్థతకు గురై రామాయంపేటలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గుర్తు తెలియని వ్యక్తి ఆచూకీ కోసం ప్రయత్నిస్తున్నామని ఎస్‌ఐ రంజిత్ తెలిపారు. మంగళవారం రాత్రి ఆయన ఇందుకు సంబంధించి వివరాలు వెల్లడించారు. మండలంలోని ఖాజాపూర్‌వద్ద రోడ్డుపై పడిపోయి ఉన్న ఈ యువకుడిని ఆస్పత్రికి తరలించామని చెప్పారు. సదరు యువకుడు మాట్లాడే స్థితిలో లేడని, అతని ఆచూకీ ఎవరికైనా తెలిస్తే తమకు సమాచారం అందజేయాలని సూచించారు.

అంబరాన్నంటిన దసరా సంబురం

జిల్లా వ్యాప్తంగా దసరా పండగ అంబరాన్ని అంటింది. సోమవారం ఆయా గ్రామాల్లో జమ్మి చెట్టుకు పూజలు చేసి విజయ దశమి వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. ప్రజలు నూతన వస్త్రాలు ధరించి, పాలపిట్టను దర్శించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల్లో భక్తుల సందడి నెలకొంది. పలు గ్రామాల్లో రావణ ప్రతిమను దహనం చేయగా.. ఈ అపురూప దృశ్యాలను ఆసక్తిగా తిలకించేందుకు జనం భారీగా తరలివచ్చారు.


మనోహరాబాద్(తూప్రాన్): జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న భక్తులు


వెల్దుర్తి(తూప్రాన్): రావణాసుర ప్రతిమను దహనం చేస్తున్న భక్తులు


చిలప్‌చెడ్(నర్సాపూర్): అజ్జమర్రిలో అమ్మవారి ఊరేగింపు


పెద్దశంకరంపేటలో ..


చిన్నశంకరంపేట(మెదక్): శేరిపల్లిలో..


చిన్నశంకరంపేట(మెదక్): శేరిపల్లిలో ..


రేగోడ్(మెదక్): జంబిచెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు


నిజాంపేటలో..


తూప్రాన్: జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న చైర్మన్ రవీందర్‌గౌడ్


రామాయంపేట(మెదక్): నార్సింగిలో పూజలు చేస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి


కౌడిపల్లి: దేవులపల్లిలో దుర్గాదేవి శోభాయాత్రలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి


చిలప్‌చెడ్(నర్సాపూర్): ఫైజాబాద్‌లో అమ్మవారి సన్నిధిలో ..

ఇంట్లోకి వెళ్లకుండా కంచె ఏర్పాటు

- పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు
- స్పందించని అధికారులు
- ఊరికి దూరంగా దసరా పండగ

తూప్రాన్: ఇంట్లోకి వెళ్లకుండా కంచె ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ పోలీసులకు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో దసరా పండగను ఊరికి దూరంగా జరుపుకోవాల్సి వచ్చిందని ఆ కుటుంబం ఆందోళన వ్యక్తం చేస్తుంది. ఈ సంఘటన మండలంలోని వెంకటరత్నాపూర్ గ్రామంలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటరత్నాపూర్ గ్రామానికి చెందిన నాగులపల్లి మహిపాల్‌రెడ్డి కొంత కాలంగా హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. కొన్ని రోజుల క్రితం స్వగ్రామంలోని తన ఇంటి నెంబరు 1–10/1కు వచ్చేసరికి ఇంటికి వెళ్లకుండా గ్రామానికి చెందిన యాదిరెడ్డి, వెంకట్‌రాంరెడ్డి అనే ఇద్దరు వ్యక్తులు రాతి కడీలు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ వైరుతో కంచె ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నాడు. ఈ విషయాన్ని ఎస్పీ, కలెక్టర్, ఆర్డీఓలకు ఫిర్యాదు చేసినా.. వారు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదన్నారు. ఉన్నతాధికారులు, నాయకులు స్పందించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.


ఇంట్లోకి వెళ్లకుండా ఫెన్సింగ్ వైరుతో ఏర్పాటు చేసిన కంచె

బీఆర్‌ఎస్‌లో చేరికలు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని శాలిపేట గ్రామ యూత్ సభ్యులు శాలిపేట సర్పంచ్ పోచయ్య, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్ ఆధ్వర్యంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మంగళవారం వారికి ఆమె కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్‌లో చేరిన వారిలో నాగరాజు, రవి, రమేశ్, మహేశ్, సుధాకర్, రఘుపతి, సందీప్, బాలకిషన్, ప్రసాద్, సురేశ్, నవీన్ తదితరులు ఉన్నారు.

24ఎండికె63. బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే

రామాయంపేట(మెదక్): మండలంలోని వల్లాపూర్ గ్రామానికి చెందిన యువకులు మంగళవారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దుబ్బాక పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి వారి మెడలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేసి పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందేలా కృషి చేయాలని నార్సింగి జెడ్పీటీసీ కృష్ణారెడ్డి సూచించారు.


రామాయంపేట(మెదక్): వల్లాపూర్‌లో..

వైకుంఠ రథం బహూకరణ


వైకుంఠరథం బహూకరిస్తున్న మహిపాల్‌రెడ్డి, సర్పంచ్

టౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని మహ్మద్‌నగర్ గ్రామానికి సర్పంచ్ దివ్య భర్త టమాటా సాగు ద్వారా రూ. కోటికి పైగా లాభం పొంది రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న రైతు మహిపాల్‌రెడ్డి తన తండ్రి కిషన్‌రెడ్డి జ్ఞాపకార్థం గ్రామానికి మంగళవారం వైకుంఠ రథం బహూకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజునాయక్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రామాగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గోవర్దన్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, వెంకన్న, గోపాల్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, యాదయ్య, యాదుల్, పోచయ్య, వివేకానందయూత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో రూ.1.50 లక్షలు స్వాధీనం

తూప్రాన్: వాహన తనిఖీల్లో భాగంగా రూ. 1.50 లక్షల నగదును సీజ్ చేశామని ఎస్‌ఐ శివానందం తెలిపారు. స్థానిక టోల్ ప్లాజా వద్ద మంగళవారం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో నిర్మల్ జిల్లాకు చెందిన గజానంద్ చౌహాన్ వాహనంలో తరలిస్తున్న రూ.1.50 లక్షలు పట్టుకున్నామని చెప్పారు. ఆ నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు ఆయన చూపించలేదని ఎస్‌ఐ తెలిపారు.


నగదును స్వాధీనం చేసుకుంటున్న ఎస్‌ఐ శివానందం

దుర్గామాత నిమజ్జనోత్సవం

జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాలను సోమవారం, మంగళవారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు, యువకుల నత్యాలు, అమ్మవారి నామస్మరణతో శోభయాత్రను నృత్యాలు చేస్తూ భక్తులు ఆనందోత్సవాల మధ్య భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.


మనోహరాబాద్(తూప్రాన్): కాళ్ళకల్‌లో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు


శివ్వంపేట(నర్సాపూర్): గోమారంలో..


టేక్మాల్(మెదక్): బొడ్మట్‌పల్లిలో శోభయాత్ర..


పెద్దాపూర్‌లో శోభయాత్ర ..


కొల్చారం(నర్సాపూర్): రంగంపేటలో ..

తండాకు రావాల్సిన నీరు కెనాల్‌కు మళ్లింపు

చోద్యం చూస్తున్న అధికారులు

చిన్నశంకరంపేట(మెదక్): కాళేశ్వరం కాల్వ పనులు కోసం భగీరథ నీటిని కెనాల్‌కు తరలిస్తున్నా.. అధికారులు చోద్యం చూస్తున్నారని కామారం గోప్యాతండా గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెండు నెలల క్రితం కాళేశ్వరం కాల్వపై నిర్మించిన బ్రిడ్జి వద్ద భగీరథ పైప్‌లైన్ కట్ చేశారు. పనులు పూర్తి చేశాక లైన్‌ను పునరుద్ధరిస్తారని అనుకున్నామన్నారు. కానీ కట్ చేసిన పైప్‌లైన్‌ను రిపేర్ చేయకుండా భగీరథ నీటిని కాళేశ్వరం కాల్వకు మళ్లించారని తెలిపారు. తాగునీటి కోసం వ్యవసాయ బావుల వద్దకు వెళ్తున్నామని వాపోయారు. అధికారులు స్పందించి తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.


కెనాల్‌కు వెళ్తున్న భగీరథ నీరు

కాంగ్రెస్ నాయకుల అలయ్ బలయ్

మెదక్: దసరా ఉత్సవాలను పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకులు మంగళవారం పట్టణంలోని సాయిబాలాజీ గార్డెన్‌లో అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా పలు పార్టీల నుంచి కొందరు నాయకులు, కార్యకర్తలు రోహిత్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తిమ్మన్న అనీల్‌కుమార్, హఫీజ్, చౌదరి సుప్రభాత్‌రావు పాల్గొన్నారు.